
సూర్య
www.suryaa.com
# ప్రజ్ఞ
suryaapragnamagazine@gmail.com
బుధవారం 21 మే 2025
పేజీలు 8






## AP DSC
# సబ్జెక్ట్ రివిజన్ మొదలు పెడదామా..?

**GENERAL ENGLISH** ★ **REASONING**



ఎకానమి

ప్రజ్ఞ సంచిక కోసం
క్యూఆర్ కోడ్
స్కాన్ చేయండి



జాగ్రఫీ




బయాలజి

# ఏపీ మెగా డిఎస్సీ

# సబ్జెక్టు రివిజన్ మొదలు పెడదామా..?

**పోటీపరీక్షలకి సంవత్సరాలపాటు విపరీతంగా చదవటమే కాదు ఎగ్జాం జరగబోయే చివరి రోజుల్లో రివిజన్ కూడా చాలా అవసరం. ఈ రివిజన్ ఎగ్జామ్ తేదీకి ఓ 20 రోజుల ముందు నుండి చేయడం ప్రారంభించాలి.**

నెల లేదా రెండు నెలల నుండి అంటే అది రివిజన్ అవ్వదు. రెండవసారి చదవటం అవుతుంది. ఉదాహరణకి వచ్చే నెల అంటే జూన్ 6వ తేదీ నుండి డిఎస్సీ పరీక్షలు ప్రారంభమవు తాయి. ఈ రోజు బుధవారం. ఇరవైవ తేదీ, ఇంకా ఖచ్చితంగా పరీక్షలు 15 రోజులకి ప్రారంభమవుతాయి. ఇప్పుడు ఎవరైనా రివిజన్‌లోనే ఉండాలి. కొత్తగా చదవకూడదు. చదివినా ఎక్కదు. ఇప్పుడు రివిజన్‌లో ఉన్నవారే జాబ్ కొడతారు. ఇది కాదనలేని సత్యం.

**రివిజన్ ఎలా చేయాలి ...**

మళ్ళీ ఇక్కడ ఇంకో చిక్కు ఉంది. రివిజన్ అంటే పర్టిక్యులర్‌గా డిఎస్సీ లాంటి పరీక్షలకి వచ్చినప్పుడు చాలా సిలబస్ ఉంటుంది. కనుక కోర్ ఏరియాలే రివిజన్ చేయాలి. ఉదాహరణకు ఎక్కువ మార్కుల సాధనకు కారణమయిన కంటెంట్‌ని బాగా చూసుకోవాలి. ఇదే డిఎస్సీ పరీక్షల్లో కోర్ ఏరియా ఒక్కోసారి రివిజన్ చేస్తున్నప్పుడు మళ్ళీ సబ్జెక్ట్ కొత్తగా అనిపిస్తుంది. గుర్తులేనట్టు కూడా అనిపిస్తుంది. కానీ కంగారు పడవద్దు. ఇంతకు ముందు మీరు చదివింది మీ మెదడులో భద్రంగానే ఉంది. అవసరం అయినపుడు అది ఎగ్జాం సెంటర్‌లో గుర్తుకు వస్తుంది. కనుక ఒకసారి అలా అలా చూసుకోండి. దీనినే మనం అసంకల్పిత చర్య అనవచ్చునేమో.

రివిజన్ దశలో మీరు మానశికంగా కీలకంగా ఉండాలి. దేన్నీ మైండ్‌కి తగిలించుకోవద్దు. ఉన్నవి కొద్ది రోజులే. కనక కాస్త ఓపిక పట్టండి.

**సొంత నోట్సు ప్రయోజనకరం -**

చాలామంది ఉద్యోగ విజేతలు కీలక పాయింట్లను షార్ట్‌కట్‌లో నోట్సులో రాసుకుంటారు. ఇలా రాసుకుంటే కనక ఇది మంచి పని. మీరు ఏవైతే కీలకం అనుకుని రాసుకుంటారో అవే పరీక్షలో ఎక్కువగా తగిలే అవకాశాలుంటాయి. రివిజన్ చేసేటప్పుడు ప్రతి సబ్జెక్టుకు సంబంధించి ఇలాంటి షార్ట్ నోట్సుల వల్ల బహుళ ప్రయోజనాలుంటాయి. మీరు చదివిన అనంతమైన హద్దులు లేని పాఠాలకి చెందిన సారమే ఈ షార్టు నోట్సులు. వీటిని చివరి పదిహేను లేదా ఇరవై రోజులకి రివిజన్ చేసుకోవాలి.

**కంటెంట్‌లో ఎక్కువగా ప్రత్యక్ష ప్రశ్నలు ....**

డిఎస్సీ సబ్జక్టుల కంటెంట్‌లో అడిగే ప్రశ్నలు చాలా వరకు ప్రత్యక్ష ప్రశ్నలే ఉంటున్నాయి. ఉదాహరణకు స్కూలు అసిస్టెంట్ సోషల్‌లో భూగోళశాస్త్రం, చరిత్ర, పాలిటిక్స్, ఎకనామిక్స్‌లలో అడిగేవన్నీ డైరెక్ట్ ప్రశ్నలే ఉంటున్నాయి. కనుక మీరు గతంలో వీటి కంటెంట్ చదివి ఉన్నారు. కనుక ఇక రివిజన్‌లో మల్టిబుల్ ప్రశ్నలకి లేదా వన్‌వోర్డ్ ప్రశ్నల ప్రిపరేషన్‌కి వెళ్ళిపోవచ్చు. అంటే నేను అంటాను, ఆబ్జెక్టివ్ చదవవచ్చు. మీరు ఇంతకు ముందు కాన్సెప్ట్ కంటెంట్ చదివి ఉన్నారు. కనుక దాని బేస్‌పై ఆబ్జెక్టివ్ ప్రశ్నలు - జవాబులు చదవవచ్చును. మనసు పెట్టి చదువుతూ పోతే మీకే తెలుస్తుంది. ఏ ప్రశ్న రావచ్చు, ఏది రాదు అనేది. మాగ్జిమమ్ మీ సిక్త్‌సెన్స్ చెప్పేస్తుంది. కనక రివిజన్‌లో ఇంకో పద్ధతి ఆబ్జెక్టివ్ బిట్లను చదివేయడం ప్రయోజనం కాగలదు.

**పోటీ పరీక్షలకి సంవత్సరాలపాటు కష్టపడి చదవటమే కాదు, ఎగ్జాం జరగబోయే చివరి రోజుల్లో రివిజన్ కూడా చాలా ముఖ్యం. రివిజన్‌లో కోర్ ఏరియాలపై దృష్టి సారించాలి. రివిజన్‌లో కొత్త టాపిక్‌లను చదవకూడదు. ఎక్కువ మార్కుల సాధనకు కారణమయిన కంటెంట్‌ని బాగా చూసుకోవాలి. కీలక పాయింట్లను షార్ట్‌కట్‌లో నోట్సులో రాసుకోవాలి. ప్రశ్నల సరళిననుసరించి ప్రిపేరవ్వాలి. నమూనా ప్రశ్నాపత్రాలు సాధన చేయాలి. ఈ పదిహేను రోజులు నిజాయితీగా కష్టపడండి... విజయం సాధించండి....**



**రివిజన్‌లో భయాందోళనలు వద్దు -**

ఇంతకు ముందే మీకు నేను చెప్పినట్లు రివిజన్‌లో కొత్త టాపిక్‌లను తీసుకొని చింతించవద్దు. భయాందోళనకు లోనుకావద్దు. మీరు జాబ్‌ని సాధించగలిగిన బలమైన టాపిక్‌లనే రివిజన్ లిస్టులో చేర్చుకోండి. ఓవర్ థింకింగ్ మిమ్ములను ముంచేస్తుంది. మీ ప్రయత్నం మీరు చేశారు. లోపం లేకుండా మీ ప్రిపరేషన్ జరిగింది. కనక మీకు నేటితో ఇప్పుడు పదిహేను రోజులున్నాయి. కనక వీటిని విజయవంతంగా వినియోగించండి.

సమతుల ఆహారం తినండి. సరైన నిద్రపోండి. ఈ పదిహేను రోజులు నోరుకట్టు కోవాలి. ఏదిపడితే అది తినవద్దు. ఎక్కడికి పడితే అక్కడికి వెళ్ళవద్దు. ఎందుకంటే మీకు సమయం లేదు. మీ స్నేహితులతో ముఖ్యంగా బంధువులతో చాలాచాలా తక్కువ మాట్లాడండి. నోటిదాకా వచ్చిన మాటలను కూడా మింగేయండి. మన పరిస్థితి బాగోలేదు. మనకి జాబ్ రావాలి.

**మిమ్ములను మీరు నమ్ముకోవాలి ....**

బిలీవింగ్ ఇన్ యువర్‌సెల్ఫ్. చివరి రివిజన్ పీరియడ్‌లో మీరు నమ్మేది మిమ్మల్నే. ఎవరో వచ్చి ఏదో చేయరు. మీ శక్తి సామర్థ్యాలమీద నమ్మకం ఉంచండి. మీరు చదివిన సబ్జెక్టుపై నమ్మకం ఉంచండి. సిస్టంపై నమ్మకం ఉంచండి, నాకు జాబ్ రావాలి అనే ఆలోచన బ్యాక్‌డ్రాప్‌లో ఎల్లవేళలా ఉంచుకోవాలి. ఊహించుకోవాలి. దానికి తగ్గట్టుగా కార్యాచరణను రూపొందించుకోవాలి. రివిజనే కదా అని ఎక్కడపడితే అక్కడ కూర్చొని చదవద్దండి. మంచాలపై పడుకొని కొందరు చదువుతుంటారు. అది కరెక్ట్ కాదు. ఒక కుర్చీలో సౌకర్యంగా కూర్చొని, ఎదురుగా టేబిల్‌ని పెట్టుకొని చదవండి. చదివే భంగిమ కూడా పోటీ పరీక్షల్లో అవసరం.

**రేపటి రివిజన్‌ని ఈరోజే ప్లాన్ చేసుకోవాలి...**

రివిజన్‌పై మీరు గొప్పగా దృష్టి పెట్టాలంటే రేపు రివిజన్ చేయవలసిన టాపిక్‌లను రాత్రి డిసైడ్ చేసుకొని పడుకోవాలి. పొద్దున్నే కన్‌ఫ్యూజన్ లేకుండా, టైమ్ వేస్టు కాకుండా, డైరెక్టుగా సబ్జక్టుకి దిగిపోవచ్చు. ప్లాన్ ఉండాలండి. రివిజన్ చేసేటప్పుడు మధ్య మధ్యలో క్రమం తప్పకుండా బ్రేక్ ఇవ్వండి. మంచినీళ్ళు ఎక్కువగా తాగండి. స్మార్ట్‌ఫోన్‌లు, లాప్‌టాప్‌లు పక్కన పడేయండి. వినడానికి కేటాయించే సమయం తప్ప, కొద్దిపాటి విరామం తప్ప, మిగతా సమయం అంతా మీరు ఈ పదిహేను రోజులు రివిజన్‌కే కేటాయించాలి. ఎందుకంటే మీకు ఉద్యోగం అంటే ఇష్టం కాబట్టి. దీనిపైన ఆధారపడే పెళ్ళి, జీవితం ఉంటాయి కాబట్టి. కనక ఈపదిహేను రోజులు నిజాయితీగా కష్టపడండి. జాగ్రత్తగా రివిజన్ చేయండి. మళ్ళీ చెప్తున్నా, మీ ప్రయత్నం మీరు చేయండి మరియు మీరు చేసే ప్రయత్నాన్ని ప్రకృతి గమనిస్తుంది. అది మీకు సహకరిస్తుంది. మిమ్ములను ఉద్యోగ సింహాసనంపై కూర్చో పెడుతుంది.

**బెస్ట్‌ఆఫ్‌లక్**



**హిస్టరీ రఫీసార్**
**అసిస్టెంట్ ప్రొఫెసర్**
**సెల్: 9848827238**

# విద్య, ఉద్యోగ సమాచారం




**ఏపీ మెగా డీఎస్సీ 2025 షెడ్యూల్**

దరఖాస్తులకు చివరి తేది: మే 15, 2025

మాక్ టెస్ట్‌లు: మే 20 నుంచి అందుబాటులోకి వస్తాయి.

హాల్‌టికెట్ల డౌన్‌లోడ్: మే 30 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

ఏపీ డీఎస్సీ ఆన్‌లైన్ పరీక్షలు: జూన్ 6 నుంచి జులై 6 వరకు నిర్వహిస్తారు.

ప్రాథమిక కీ విడుదల: అన్ని పరీక్షలు పూర్తయిన రెండో రోజే ప్రాథమిక కీ విడుదల చేస్తారు.

అభ్యంతరాల స్వీకరణ: ఆ తర్వాత 7 రోజుల పాటు అభ్యంతరాలు స్వీకరిస్తారు.

ఫైనల్ కీ: అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసిన ఏడు రోజుల తర్వాత ఫైనల్ కీ విడుదల చేస్తారు.

మెరిట్ జాబితా: ఫైనల్ కీ విడుదల చేసిన 7 రోజుల తర్వాత ఫలితాలు విడుదల చేస్తారు.

**జిల్లా కోర్టుల్లో ఉద్యోగాల భర్తీ**

ఆంధ్రప్రదేశ్ లోని జిల్లా కోర్టుల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకై ఏపీ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 1620 ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు సంబంధించిన దరఖాస్తు ప్రక్రియ మే 13వ తేదీ నుంచి ప్రారంభమయింది. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాలి. పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైట్ https://aphc.gov.in చూడొచ్చు.

ఈ పోస్టుల్ని జిల్లాలవారీగా భర్తీ చేయనున్నారు. వీటిలో సబార్డినేట్ పోస్టులు 651 ఉన్నాయి. జూనియర్ అసిస్టెంట్ పోస్టులు 230 ఉన్నాయి. ఏపీ హైకోర్టు అధికారిక వెబ్‌సైట్ ద్వారా అప్లికేషన్లు దాఖలు చేయవచ్చు. ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులు జూన్ 2వ తేదీ వరకు స్వీకరించనున్నారు.

ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగరీ అభ్యర్థులు 800 రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ , దివ్యాంగ అభ్యర్థులు 400 రూపాయలు దరఖాస్తు ఫీజు చెల్లించాలి.

ఏపీ కోర్టుల్లోని సబార్డినేట్ పోస్టులకు 7వ తరగతి విద్యార్హత కాగా.. జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు డిగ్రీ విద్యార్హత. కాపీయిస్ట్, టైపిస్ట్, స్టెనోగ్రాఫర్, రికార్డ్ అసిస్టెంట్ పోస్టులకు ఇంటర్, డిగ్రీ విద్యార్హతతో పాటు సంబంధిత విభాగంలో ఉత్తీర్ణత ఉండాలి. టైపింగ్ తప్పనిసరి. కంప్యూటర్ అనుభవం ఉండాలి. వయస్సు 42 ఏళ్లలోపుండాలి. రిజర్వేషన్ కేటగరీ అభ్యర్థులకు గరిష్టవయసులో మినహాయింపు ఉంటుంది.

రాత పరీక్ష ఆధారంగా ఎంపిక ఉంటుంది. జనరల్ ఇంగ్లీషు, జనరల్ నాలెడ్జి విభాగాలలో పరీక్ష ఉంటుంది.

| | |
|---|---|
| మొత్తం ఖాళీలు : | -1620 |
| జూనియర్ అసిస్టెంట్ | - 230 |
| ఆఫీస్ సబార్డినేట్ | - 651 |
| ప్రాసెస్ సర్వర్ | - 164 |
| రికార్డ్ అసిస్టెంట్ | - 24 |
| కాపీయిస్ట్ | - 193 |
| ఎగ్జామినర్ | - 32 |
| ఫీల్డ్ అసిస్టెంట్ | - 56 |
| టైపిస్ట్ | - 162 |
| స్టెనోగ్రాఫర్ | - 80 |
| డ్రైవర్ | - 28 |

**ఆంధ్రప్రదేశ్‌లో హోంగార్డ్ పోస్టుల భర్తీ**

ఆంధ్రప్రదేశ్ సీఐడీవిభాగంలో 28 హోంగార్డు పోస్టుల భర్తీకి పోలీసు శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన మహిళా, పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థుల వయసు 18 నుంచి 50 ఏళ్ల లోపు ఉండాలి. పురుష అభ్యర్థులు 160, మహిళా అభ్యర్థులు 150 సెం.మీ.. ఎత్తు ఉండాలి. ఎస్టీ మహిళలకు 5 సెం.మీ సడలింపు ఉంటుంది. దరఖాస్తుదారులకు కంప్యూటర్ పరిజ్ఞానం, లైట్, హెవీ మోటారు వాహన డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. ఏపీ పోలీస్ సీఐడీ వెబ్‌సైట్ https://cid.appolice. gov.in/ ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చు. దరఖాస్తుల పరిశీలన అనంతరం అర్హులైన అభ్యర్థులకు కంప్యూటర్, టైపింగ్, డ్రైవింగ్ పరీక్ష నిర్వహించి తుది ఎంపిక చేస్తారు. పూర్తి వివరాల కోసం 94407 00860 నంబర్‌కు ఆఫీసు పనివేళల్లో సంప్రదించవచ్చు.

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

(గతవారం తరువాయి)

**30.కింది మూడు రాష్ట్రాలలో ఏవి అత్యంత పేద రాష్ట్రాలుగా పరిగణించబడుతున్నాయి?**
ఎ. మధ్యప్రదేశ్, హర్యానా, జార్ఖండ్
బి. ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్
సి. జార్ఖండ్, బీహార్, ఉత్తరప్రదేశ్
డి. బీహార్, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్
జవాబు : సి

**31.ఆర్థికవేత్తలు సాధారణంగా పేదవారిని, దేని ఆధారంగా గుర్తిస్తారు?**
ఎ. ఆదాయం బి. వ్యయం
సి. జీవన ప్రమాణం డి. వృత్తి
జవాబు : డి

**32. పేదవారియొక్క ఆహారం మరియు వారి పౌష్టికాహార స్థాయిని మెరుగుపరచడానికి ప్రభుత్వం ఏ కార్యక్రమాలు ప్రారంభించినది?**
ఎ. ప్రజా పంపిణీ వ్యవస్థ
బి. మధ్యాహ్న భోజన పథకం
సి. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ స్కీమ్
డి. పైవన్నీ
జవాబు : డి

**33.2011-12లో భారతదేశంలోని ఏ రాష్ట్రంలో అత్యధిక పేదరికం రేటు ఉంది?**
ఎ. మధ్యప్రదేశ్ బి. ఒడిషా
సి. పశ్చిమబెంగాల్ డి. బీహార్
జవాబు : బి

**34.నేషనల్ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ ఏ సంవత్సరంలో ప్రారంభించబడినది?**
ఎ. 2001 బి. 2004
సి. 2007 డి. 1998
జవాబు : బి

**35. కనీస జీవన ప్రమాణాల ఆధారంగా 1938లో జాతీయ ప్రణాళికా సంఘం సూచించిన దారిద్ర్య రేఖ ఎంత?**
ఎ. రూ. నెలకు తలసరి 10-15
బి. రూ. నెలకు తలసరి 15-20
సి. రూ. నెలకు తలసరి 20-25
డి. రూ. నెలకు తలసరి 25-30
జవాబు :బి

**36. మనదేశంలో పేదరికానికి ప్రధాన కారణం**
ఎ. అధిక జనాభా ఒత్తిడి
బి. అల్ప మూల ధన నిర్మాణం
సి. మౌలిక సదుపాయాల కొరత
డి. పైవన్నీ
జవాబు : డి

**37. చిన్న పట్టణాలు మరియు గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించేందుకు 1993లో ప్రారంభించిన పథకం ఏది?**
ఎ. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం
బి. జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్
సి. ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన
డి. స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన
జవాబు : సి

**38.2011-12 లెక్కల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో వ్యక్తికి సంబంధించి దారిద్ర్య రేఖ నెలకు ఎంతగా నిర్ణయించబడినది?**
ఎ. రూ. 786 బి. 816
సి. రూ. 687 డి. 863
జవాబు : బి

**39. 2011 జనాభా లెక్కల ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువున ఎంత శాతం ఉన్నారు?**
ఎ. 22% బి. 32%
సి. 42% డి. 26%
జవాబు : ఎ

**40.సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన (యస్‌జిఆర్‌వై) ఏ సంవత్సరంలో ప్రారంభించబడినది?**
ఎ. 1988 బి. 2001
సి. 2004 డి. 2007
జవాబు : బి

**41. ఇంటెన్సివ్ అగ్రికల్చర్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ (ఐఎడిపి) ఏ సంవత్సరంలో ఇంటెన్సివ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్‌లో మొదటి ప్రధాన ప్రయోగంగా ప్రారంభించబడినది?**
ఎ. 1960 బి. 1965
సి. 1970 డి. 1968
జవాబు : ఎ



# పేదరికం - ప్రాక్టీస్ బిట్స్

**42. పౌరుల ఏ హక్కును అమలు చేయడం ద్వారా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం (2005) ప్రారంభించబడినది?**
ఎ. నిరుద్యోగ హక్కు బి. జీవించే హక్కు
సి. ఆస్తిహక్కు డి. పనిచేసే హక్కు
జవాబు : డి

**43.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎప్పుడు ఆమోదించబడినది?**
ఎ. 2001 బి. 2003
సి. 2005 డి. 2007
జవాబు : సి

**44. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 గ్రామీణ కుటుంబాలకు సంవత్సరానికి ఎన్ని రోజుల వేతన ఉపాధికి హామీ ఇస్తుంది?**
ఎ. 100 బి. 120
సి. 180 డి. 240
జవాబు : ఎ

**45.ప్రధానమంత్రి ఉజ్వల యోజన ప్రారంభించబడిన సంవత్సరం ఏది?**
ఎ. మే 2014 బి. మే 2016
సి. ఫిబ్రవరి 2017 డి. ఫిబ్రవరి 2018
జవాబు : బి

**46. స్వయం సహాయక బృందం యొక్క ప్రాథమిక లక్ష్యం ఈ క్రింది వానిలో**
ఎ. వ్యవసాయ సాంకేతికతను మెరుగుపరచడం కోసం
బి. రైతులకు మేలురకం విత్తనాలను అందించడం
సి. ప్రాథమిక విద్య నాణ్యతను పెంచడం
డి. గ్రూపులకు మైక్రోఫైనాన్స్ అందించడం
జవాబు : డి

**47.దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి యోజన పథకం యొక్క ప్రధాన లక్ష్యం?**
ఎ. ప్రతి గ్రామీణ గృహానికి నిరంతర విద్యుత్‌ను అందించడం
బి. పట్టణ ప్రాంతాలకు విద్యుత్తును అందించడం
సి. గ్రామీణ ప్రాంతాల్లో ఎల్‌ఈడీ బల్బుల వాడకాన్ని ప్రోత్సహించడం
డి. పట్టణ ప్రాంతాల్లో ఎల్ఇడి బల్బుల వాడకాన్ని ప్రోత్సహించడం
జవాబు : ఎ
వివరణ : ఈ పథకాన్ని పాట్నాలో ప్రధాని ప్రారంభించారు.
2022 నాటికి ప్రతి గ్రామీణ గృహానికి నిరంతర విద్యుత్‌ను అందించడం ఈ పథకం లక్ష్యం.
రాజీవ్‌గాంధీ గ్రామీణ విద్యుదీకరణ యోజన స్థానంలో ఈ పథకం ప్రారంభించబడినది.

**48. సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజనతో ఏ పథకం విలీనం చేయబడినది?**
ఎ. స్వర్ణ జయంతి గ్రామ యోజన
బి. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన
సి. జవహర్ గ్రామ సమృద్ధి యోజన
డి. జవహర్ రోజ్‌గార్ యోజన
జవాబు : సి
వివరణ : ఈ పథకం సెప్టెంబరు 25, 2001లో ప్రారంభించబడినది.
ఉపాధి హామీ పథకం మరియు జవహర్ గ్రామ సమృద్ధి యోజనల నిబంధనలను విలీనం చేయడం ద్వారా సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజనను ప్రారంభించారు.
గ్రామాల్లో ప్రజలకు ఉపాధి మరియు ఆహారాన్ని అందించడం ఈ పథకం లక్ష్యం.

**49.ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పిఎమ్-కిసాన్) 2019లో ఉత్తరప్రదేశ్‌లోని ఏ ప్రాంతం నుండి ప్రారంభించారు?**
ఎ. అలహాబాద్ బి. వారణాసి
సి. లక్నో డి. గోరఖ్‌పూర్
జవాబు : డి
వివరణ : ఈ పథకం డిసెంబరు 1, 2018 నుండి అమలులోకి వచ్చింది.
ఈ పథకం అధికారికంగా 24 ఫిబ్రవరి, 2019న గోరఖ్‌పూర్ నుండి ప్రారంభించబడినది.
ఈ పథకం కింద రైతులందరూ కనీస ఆదాయ మద్దతుగా సంవత్సరానికి 6,000 రూపాయల వరకు పొందుతారు.
మూడు సమాన వాయిదాలలో ప్రతి సంవత్సరం రూ. 6,000 చెల్లించబడుతుంది.
సంవత్సరానికి రూ. 75,000 కోట్లు ఈ పథకం కోసం ఖర్చు అవుతుంది.

**50. 2008-09 లో ప్రారంభించిన ప్రధానమంత్రి రోజ్‌గార్ ప్రజన్ కార్యక్రమము యొక్క ప్రధాన లక్ష్యం ఏమిటి?**
ఎ. యస్‌సి/యస్‌టిలకు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం.
బి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గ్రామోద్యోగ సేవలు మరియు వాణిజ్య కార్యకలాపాలను ప్రోత్సహించడం ద్వారా ఉపాధి అవకాశాల కల్పన.
సి. పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను విస్తరించడం ద్వారా ఉపాధి కల్పన
డి. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కల్పించడం.
జవాబు : బి
వివరణ : ఈ పథకం 2008-09లో ప్రారంభించబడినది.
గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో గ్రామ పరిశ్రమలు మరియు వాణిజ్య కార్యకలాపాలను ప్రోత్సహించడం ద్వారా ఉపాధి అవకాశాలను సృష్టించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం.
ఇది గ్రామీణ మరియు సెమీ-అర్బన్ ప్రాంతాల్లో స్వయం ఉపాధి మరియు వ్యవస్థాపక అవకాశాలను సృష్టించే లక్ష్యంతో ఏర్పాటు చేయబడిన క్రెడిట్ - లింక్ట్ సబ్సిడీ ప్రోగ్రామ్.

**51.పాఠశాల విద్యలో వ్యవస్థ విస్తృత పాలన మరియు పరివర్తనను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో నీతి ఆయోగ్ ప్రారంభించిన సాత్-ఇ ప్రాజెక్టు ఈ రాష్ట్రాలతో సంబంధాన్ని కలిగి ఉంది.**
ఎ. జార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్
బి. గుజరాత్, పంజాబ్, హర్యానా
సి. కేరళ, గోవా, తమిళనాడు
డి. అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, అస్సాం.
జవాబు : ఎ
సత్-ఇ (యస్ఎటిహెచ్-ఇ) అనేది సస్టైనబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ - హ్యూమన్ క్యాపిటల్ ఇన్ ఎడ్యుకేషన్.
ఈప్రాజెక్టు, వృత్తి విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధ్యాయుల శిక్షణ మరియు తరగతి గదులలో సాంకేతికతను ప్రవేశపెట్టడను ప్రోత్సహిస్తుంది.
పాఠశాల విద్యకు రోల్ మోడల్‌గా వ్యవహరించడానికి జార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఎంచుకోబడ్డాయి.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# GENERAL ENGLISH for All Competitive Exams

(Continued from last week...)

## PREPOSITIONS

35. "I should be here ----------- the stroke of five," Venu said.
Choose the correct preposition to fill in the given blank.
a) on b) by
c) in d) at
(Note : Score is added more than one option is suitable )

36. Sriram continued his batting carefully ------------he was hungry.
Choose the phrasal preposition that fits the blank.
a) due to b) for the sake of
c) in front of d) in addition to

37. The rain falls -------- .Choose the correct option that fits the blank .
a) off agist b) over off
c) from under d) from above

38. He is ----------- town for a few days.
Choose the correct option that fits the blank.
a) off of b)of off
c) out of d) into off


39. I will walk --------- the super market
Choose the option that fits the blank.
a) to upto b) off of
c) upto d) due to

40. He stood -----------all his friends and felt very happy.
Choose the preposition that fits the blank.
a) since b) among
c) from d) upon

41. This is a book for children -----------Africa and its people.
Choose the word that fits the blank
a) over b) above
c) about d) according to

42. They walked across the ice.
This sentence means
a) They were under ice
b) They were on the ice
c) They broke the ice into pieces
d) They were in the ice

43.Row your boat gently ------- The stream.
Choose the word that fits the blank.
a)below b) under




# Prepositions

c) above d) along


44. The train passed-------- the tunnel
Choose the word that fits the blank.
a) below b) between
c) through d) onto

45. The King said that ------ a horse, the battle was lost.
Choose the idiomatic preposition that fits the blank.
a) in accordance with
b) by dint of
c) for want of
d) with regard to

46. A helicopter hovered -------------our house.
Choose the simple sentence for this
a) above b) below
c) under d) in

47. The rocket is going ------------ the moon.
Choose the word that fits the blank.
a) since b) from
c) along d) towards

48. Observe the following picture.
Now choose the correct preposition that fits in the blank.
The circle is ---------- the horizontal line.



a) upon
b) under
c) in
d) inside

49. My brother has returned ----------- his work place.
Choose the word that fits the blank.
a) from b) along
c) onto d) below

50. The teacher explained the problem -------------the students.
Choose the correct preposition that fits the blank.
a) with b) to
c) by d) up

**KEY**

| | | | |
|---|---|---|---|
| 35.(d) | 36.(b) | 37.(d) | 38.(c) |
| 39.(c) | 40.(b) | 41.(c) | 42.(b) |
| 43.(d) | 44.(c) | 45.(c) | 46.(a) |
| 47.(d) | 48.(b) | 49.(a) | 50.(b) |

KVR Sir,
KVR English Academy app
Cell 9391057113



## SSC, RRB, PSC Police, Bank Exams

## REASONING CODING-DECODING

(గతవారం తరువాయి)

### కోడింగ్ - డీకోడింగ్

కోడింగ్–డికోడింగ్‌లో ఇది కొత్తరకం. చాలా క్లియర్‌గా చదవండి. సులువైన పద్ధతిలో కోడింగ్ చేయవచ్చు.

It is given that a Vowel is to be coded as the second vowel i.e. A is coded as I, E is coded as O and so on...

The consonent is to be coded as the second consonent i.e., B is coded as D, C is coded as F and so on.... The Letters and their corresponding codes are as follows :

| Letter | ---- | Code |
|---|---|---|
| A | -- | I |
| B | -- | D |
| C | -- | F |
| D | -- | G |
| E | -- | O |
| F | -- | H |
| G | -- | J |
| H | -- | K |
| I | -- | U |
| J | -- | L |
| K | -- | M |
| L | -- | N |
| M | -- | P |
| N | -- | Q |
| O | -- | A |
| P | -- | R |
| Q | -- | S |
| R | -- | T |
| S | -- | V |
| T | -- | W |
| U | -- | E |
| V | -- | X |
| W | -- | Y |
| X | -- | Z |
| Y | -- | B |
| Z | -- | C |

పైన ఇచ్చిన లెటర్స్‌ను కోడింగ్‌ను బట్టి ఇప్పుడు ప్రాబ్లమ్స్‌లో కోడింగ్, డీకోడింగ్ చేయాలి.

1. The word that is coded as RNIVO is ?
a. TLATE b. PLATA
c. PLASE d. TQUXA
ఇచ్చిన నోట్‌ను జాగ్రత్తగా చదవండి.
A Vowel is to be coded as the second vowel after it in the clockwise direction and a consonent is to be coded as the second consonent after it n the clockwise direction.
Ans. The Word PLASE is coded as RNIVO.
P=16+2--> 18--> R అవుతుంది.
L=12+2=14--> N అవుతుంది.
A అనేది ఒవెల్. ఇందులో A,E,I,O,U లో A తరువాత రెండవది I అవుతుంది.
S=19+3=22--> V అవుతుంది.
E అనేది ఒవెల్. ఇందులో రెండవ ఒవెల్ is U .
ఇపుడు వరుసగా కోడింగ్ రాస్తే
P-->R; L-->N; A-->; S-->V; E-->U
Now, PLASE coded as NNIVU.

2. The code word for Leave is ?
a. NOIXO b. NOIXU
c. JUOTO d. JUOTU
Note : Follow the above Table codes.
Now, the word LEAVE is coded as
L --> N
E --> O
A --> I
V --> X
E --> O
Now, LEAVE is coded as NOIXO.

3. The word that is coded as QUEUE is ?
a. NOIO b. SEOEO
c. NIUIU d. SIOIO
Note : Follow the above table codes.
Now, the word QUEUE is coded as
Q --> S
U --> E
E --> O
U --> E
E --> O
Now QUEUE is coded as SEOEO.

4. The word that is coded as HAND is ?
a. KIQH b. KIQF
c. KIPG d. KIQG
Note : Follow the above table codes.
Now, HAND is coded as
H --> K
A --> I
N --> Q
D --> G
Now HAND is coded as KIQG.

Dr. M.Reddi Ramu,
Professor, Viswam
Engineering College
(Autonomous),
Madanapalli



# యూపీఎస్సీ వార్షిక క్యాలెండర్-2026

**యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ), జాతీయ స్థాయిలో ఏటా అత్యున్నత సర్వీసులైన సివిల్స్‌తో పాటు పలు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు నియామక పరీక్షలను నిర్వహిస్తుంది. కేలండరు ప్రకారం ఖచ్చితంగా నిర్ణీత తేదీకే పరిక్షలను నిర్వహించటం యూపీఎస్సీ ప్రత్యేకత. అందుకే ఈ పరీక్షలకు దేశవ్యాప్తంగా లక్షలాది మంది అభ్యర్థులు పోటీపడుతుంటారు. యూపీఎస్సీ తాజాగా 2026 సంవత్సరానికి సంబంధించి వార్షిక క్యాలెండర్‌ను విడుదల చేసింది. నోటిఫికేషన్ విడుదల తేదీ, దరఖాస్తులకు చివరి తేదీలతో పాటు పరీక్ష తేదీలను సైతం ప్రకటించింది.ఈ నేపథ్యంలో యూపీఎస్సీ ఎగ్జామ్ క్యాలెండర్-2026లో పేర్కొన్న పరీక్షలు వాటి వివరాలు తెలుసుకుందాం....**

**సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ -2026**

సాధారణంగా సివిల్ సర్వీసులు అంటే కేవలం ఐ.ఎ.ఎస్. అనే భావన ఉంది. కానీ ఇండియన్ అడ్మిని స్ట్రేటివ్ సర్వీస్ (ఐ.ఎ.ఎస్), ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐ.పి.ఎస్) వంటి అఖిల భారత సర్వీసులతో పాటు 21 వివిధ సివిల్ సర్వీసులు ఈ పరీక్షలో ర్యాంకు ఆధారంగా భర్తీ చేస్తారు. సివిల్స్ వంటి ఉన్నత సర్వీసుల్లో చేరాలని కలలు కనే అభ్యర్థుల సంఖ్య లక్షల్లో ఉంటుంది. సివిల్ సర్వీసు పరీక్ష రెండు స్థాయిల్లో జరుగుతుంది. 1. ప్రిలిమినరీ పరీక్ష 2. మెయిన్ పరీక్ష, ఇంటర్వ్యూ. ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులైనవారు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు.

నోటిఫికేషన్ తేది : 14-01-2026
దరఖాస్తుకు చివరి తేది : 3-2-2026
ప్రిలిమినరీ పరీక్ష తేది : 24-5-2026
మెయిన్ ఎగ్జామినేషన్ తేదీ : 21-8-2026 (5రోజులు)

**ఎన్‌డీఏ, ఎన్ఏ ఎగ్జామినేషన్-2026**


త్రివిధ దళాల్లో ఎంట్రీ లెవల్ పోస్టుల భర్తీకి నిర్వహించే పరీక్ష నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డీఏ), నేవల్ అకాడమీ (ఎన్ఏ) ఎగ్జామినేషన్. ఈ పరీక్ష ద్వారా ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీల్లోకి చురుకైన యువతను ఎంపిక చేసి, శిక్షణ ఇచ్చి, దేశ రక్షణలో భాగస్వాములను చేస్తారు. త్రివిధ దళాల్లో లెఫ్టినెంట్ హోదా మొదలు జనరల్, అడ్మిరల్, ఎయిర్ చీఫ్ మార్షల్ వరకూ, వివిధ ఉన్నత స్థానాల్లో ఉన్న వారు, ఎన్‌డిఏ, ఎన్ఏలో శిక్షణ పొందిన వారే. ఇంటర్మీడియెట్ అర్హతతోనే ఎన్‌డీఏ, ఎన్ఏలలో అడుగు పెట్టవచ్చు. ప్రతి ఏటా రెండుసార్లు ఈ పరీక్షను నిర్వహిస్తారు.

**అర్హతలు ..**

ఆర్మీ వింగ్ పోస్టులకు ఏదైనా గ్రూపులో ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. ఎయిర్ ఫోర్స్, నేవీ పోస్టులకు ఫిజిక్స్, మ్యాథ్స్ సబ్జెక్టులతో ఇంటర్ లేదా తత్సమాన కోర్సులో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా నిర్దిష్ట శారీరక కొలతలు కూడా ఉండాలి. ఎన్ఏ (10+2 క్యాడెట్ ఎంట్రీ స్కీమ్) కోర్సులకు కేవలం పురుషులు మాత్రమే అర్హులు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఎంపిక విధానం ...**

రెండు దశల్లో ఎంపిక చేస్తారు. మొదటి దశలో.. రాత




పరీక్ష, ఇంటెలిజెన్స్ పర్సనాలిటీ టెస్ట్, ఎస్ఎస్‌బీ టెస్ట్/ఇంటర్వ్యూ, మెడికల్ టెస్టు తదితరాల ఆధారంగా ఎంపిక ప్రక్రియ నిర్వహి స్తారు. మొత్తం 900 మార్కులకు రాత పరీక్ష ఉంటుంది.

పేపర్-1 మ్యాథమేటిక్స్‌లో 300 మార్కుల కుగానూ 2 గంటల్లో పరీక్ష ఉంటుంది. పేపర్-2 జనరల్ ఎబిలిటీ 600మార్కులకు (రెండున్నర గంటలు) ఉంటుంది. నెగెటివ్ మార్కింగ్ కూడా ఉంటుంది.

**ఇంటెలిజెన్స్ అండ్ పర్సనాలిటీ టెస్టు ..**

రాత పరీక్షలో అర్హత పొందిన వారికి రెండో దశలో ఇంటెలిజెన్స్ అండ్ పర్సనాలిటీ టెస్టులను ఎస్ఎస్‌బీ నిర్వహిస్తుంది. ఈ విభాగానికి 900 మార్కులు ఉంటాయి. ఇందులో అర్హత సాధించిన వారికి ఇంటర్వ్యూ, గ్రూప్ టెస్టులు, గ్రూప్ డిస్కషన్ నిర్వహిస్తారు.

రాత పరీక్ష, ఎస్ఎస్‌బీ నిర్వహించిన ఇంటర్వ్యూలో వచ్చిన మొత్తం మార్కుల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

**ఎన్‌డీఏ, ఎన్ఏ ఎగ్జామినేషన్ (1)-2026 తేదీలు :**

నోటిఫికేషన్ తేదీ : 10-12-2025
దరఖాస్తుకు చివరి తేది : 30-12-2025
పరీక్ష తేది : 12-4-2026

**ఎన్‌డీఏ, ఎన్ఏ ఎగ్జామినేషన్ (2)-2026 తేదీలు :**

నోటిఫికేషన్ తేది : 20-5-2026
దరఖాస్తుకు చివరి తేది : 9-6-2026
పరీక్ష తేది : 13-9-2026.

**ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ఎగ్జామినేషన్-2026**

ఐఎఫ్ఎస్‌ను కూడా ఆల్ ఇండియా సర్వీస్‌గానే పేర్కొంటారు. బీఎస్సీ, బీటెక్, అగ్రికల్చరల్ బీఎస్సీ తదితర సైన్స్, ఇంజనీరింగ్ డిగ్రీ అర్హతలతో ఈ పరీక్షకు పోటీపడవచ్చు.

నోటిఫికేషన్ తేదీ : 14-1-2026
దరఖాస్తుకు చివరి తేది : 3-2-2026
ప్రిలిమినరీ పరీక్ష తేది : 24-5-2026
మెయిన్ పరీక్ష తేది : 22-11-2026 (7రోజులు)

**ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్-2026**

ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగం కోరుకునే ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు చక్కటి అవకాశం... ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (ఈఎస్ఈ). ఇందులో విజయం సాధిస్తే కేంద్రప్రభుత్వ శాఖల్లో ఉన్నత కొలువు సొంతం చేసుకోవచ్చు. సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ & టెలికమ్యూనికేషన్ తదితర విభాగాల్లో ఇంజనీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణులైన వారు ఈఎస్ఈకి అర్హులు.

నోటిఫికేషన్ తేది : 17-9-2025
దరఖాస్తుకు చివరి తేది : 7-10-2025
ప్రిలిమినరీ పరీక్ష తేది : 8-2-2026
మెయిన్ పరీక్ష తేది : 21-06-2026

**సీడీఎస్ ఎగ్జామినేషన్ - 2026**

త్రివిధ దళాల్లో పర్మనెంట్ కమిషన్ ర్యాంకులో.. ఆఫీసర్ పోస్టుల భర్తీకి నిర్వహించే పరీక్ష.. కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ (సీడీఎస్) ఎగ్జామినేషన్. ఇందులో విజయం సాధిస్తే మంచి ఉద్యోగాన్ని పొందటంతో పాటు, శిక్షణ సమయంలోనే ప్రతి నెలా స్టయిఫండ్ సైతం పొందొచ్చు. బ్యాచిలర్ డిగ్రీ అర్హతతో సీడీఎస్‌కు పోటీపడొచ్చు. ప్రతి ఏటా రెండుసార్లు ఈ పరీక్షను నిర్వహిస్తారు.

**సీడీఎస్ ఎగ్జామినేషన్ (1) - 2026 తేదీలు :**

నోటిఫికేషన్ తేదీ : 10-12-2025
దరఖాస్తుకు చివరి తేది : 30-12-2025
పరీక్ష తేది : 12-4-2026

**సీడీఎస్ ఎగ్జామినేషన్ (2) - 2026 తేదీలు :**

నోటిఫికేషన్ తేది : 20-5-2026
దరఖాస్తుకు చివరి తేది : 9-6-2026
పరీక్ష తేది : 13-9-2026.

**కంబైన్డ్ జియో సైంటిస్ట్ ఎగ్జామినేషన్ - 2026**

కేంద్ర జలవనరులు, గనుల మంత్రిత్వశాఖల్లోని ఉన్నత స్థాయి ఉద్యోగాలు సొంతం చేసుకునేందుకు మార్గం కంబైన్డ్ జియో సైంటిస్ట్ ఎగ్జామినేషన్. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో జియాలజిస్టు, జియో ఫిజిసిస్ట్, కెమిస్ట్ హైడ్రోజియాలజిస్ట్ తదితర పోస్టులను ఈ పరీక్ష ద్వారా భర్తీ చేస్తారు. జియలాజికల్ సైన్స్, జియాలజీ, అప్లయిడ్ జియాలజీ తదితర విభాగాల్లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన వారు ఈ పరీక్షకు అర్హులు.

నోటిఫికేషన్ తేది : 3-9-2025
దరఖాస్తుకు చివరి తేది : 23-9-2025
ప్రిలిమినరీ పరీక్ష తేది : 8-2-2026
మెయిన్ పరీక్ష తేది : 20-6-2026

**ఐఈఎస్/ఐఎస్ఎస్ ఎగ్జామినేషన్ 2026**

ఐఈఎస్/ఐఎస్ఎస్ ఎగ్జామినేషన్ ద్వారా ఇండియన్ ఎకనామిక్ సర్వీస్ (ఐఈఎస్). ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్ (ఐఎస్ఎస్)ల్లో చేరొచ్చు. ఎకనామిక్స్/ అప్లయిడ్ ఎకనామిక్స్ / బిజినెస్ ఎకనామిక్స్/ ఎకనో మెట్రిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివిన వారు ఐఈఎస్‌కు, స్టాటిస్టిక్స్/ మ్యాథమాటికల్ స్టాటిస్టిక్స్ / అప్లయిడ్ స్టాటిస్టిక్స్‌లో ఏదైనా ఒక సబ్జెక్టుతో బ్యాచిలర్ డిగ్రీ (లేదా) ఇవే సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ చదివిన వారు ఐఎస్ఎస్ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వంలో మంచి ఉద్యోగాన్ని సాధించటానికి ఐఈఎస్ ఐఎస్ఎస్ ఓ మంచి మార్గం.

నోటిఫికేషన్ తేది : 11-2-2026
దరఖాస్తుకు చివరి తేది : 3-3-2026
పరీక్ష తేది : 19-6-2026

**కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ - 2026**

కేంద్ర వైద్యారోగ్య సర్వీసుల్లో డాక్టర్లుగా చేరేందుకు వీలు కల్పించే పరీక్ష కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (సీఎంఎస్ఈ). దీనిద్వారా ఇండియన్ రైల్వే, ఇండియన్ ఆర్డ్‌నెన్స్ ఫాక్టరీలు, సెంట్రల్ హెల్త్ సర్వీస్ విభాగాల్లో మెడికల్ ఆఫీసర్ పోస్టులు భర్తీ చేస్తారు. ఎంబిబిఎస్ పూర్తి చేసినవారు సీఎంఎస్ఈకి దరఖాస్తు చేసుకోవచ్చు.

నోటిఫికేషన్ తేది : 11-3-2026
దరఖాస్తుకు చివరి తేది : 31-3-2026
పరీక్ష తేది : 2-8-2026.

**సీఏపీఎఫ్ (అసిస్టెంట్ కమాండెంట్స్) ఎగ్జామినేషన్ 2026**

బీఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, సీఐఎస్ఎఫ్ తదితర కేంద్ర సాయుధ బలగాల్లో ఆఫీసర్ కేడర్ పోస్టుల్లో చేరేందుకు మార్గం సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (సీఏపీఎఫ్) (అసిస్టెంట్ కమాండెంట్స్) ఎగ్జామినేషన్. గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసిన వారు ఈ పరీక్షకు అర్హులు.

నోటిఫికేషన్ తేది : 18-2-2026
దరఖాస్తుకు చివరి తేది : 10-3-2026
పరీక్ష తేది : 19-7-2026

**సీఐఎస్ఎఫ్ ఏసీ (ఈఎక్స్ఈ) ఎల్ డీసీఈ-2026**

నోటిఫికేషన్ తేది : 3-12-2025
దరఖాస్తుకు చివరి తేది : 2-12-2025
పరీక్ష తేది : 8-3-2026

**ఎస్.ఓ./ స్టెనో (జీడీ-బి/జీడీ-1) ఎల్‌డీసీఈ 2026**

నోటిఫికేషన్ తేది : 16-9-2026
దరఖాస్తుకు చివరి తేది : 6-10-2026
పరీక్ష తేది : 12-12-2026

యూపీఎస్సీ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (ఆర్‌టీ) ల కోసం 2026 జనవరి 10, జూన్ 6, జులై 7, ఆగష్టు 8, సెప్టెంబరు 26, అక్టోబరు 10, 31, డిసెంబరు 19 తేదీలను రిజర్వ్ చేశారు.

పూర్తి వివరాలకు వెబ్‌సైట్ - www.upsc.gov.in చూడండి.

**యుపిఎస్‌సి-2026 పరీక్షల క్యాలెండర్**

| వ.నెం. | పరీక్ష | నోటిఫికేషన్ తేది | పరీక్ష తేది |
|---|---|---|---|
| 1. | కంబైన్డ్ జియో సైంటిస్ట్ (ప్రిలిమ్స్) | 3.09.2025 | 8.02.2026 |
| 2. | ఇంజనీరింగ్ సర్వీస్ (ప్రిలిమ్స్) | 17.09.2025 | 8.02.2026 |
| 3. | NDA, NA పరీక్ష-1 | 10.12.2025 | 12.04.2026 |
| 4. | CDS - 2026 | 10.12.2025 | 12.04.2026 |
| 5. | సివిల్స్ (ప్రిలిమ్స్)-2026 IFS ప్రిలిమ్స్ | 14.01.2026 | 24.05.2026 |
| 6. | IES / ISS - 2026 | 11.02.2026 | 19.06.2026 |
| 7. | కంబైన్డ్ జియో సైంటిస్ట్ (మెయిన్స్) | | 20.06.2026 |
| 8. | ఇంజనీరింగ్ సర్వీస్ (మెయిన్స్) | | 21.06.2026 |
| 9. | కంబైన్డ్ మెడికల్ సర్వీస్-2026 | 11.03.2026 | 02.08.2026 |
| 10. | సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్స్-2026 | 18.02.2026 | 19.07.2026 |
| 11. | NDA, NA పరీక్ష-2 | 20.05.2026 | 13.09.2026 |
| 12. | CDS-II 2026 | 20.05.2026 | 13.09.2026 |
| 13. | సివిల్స్ (మెయిన్స్)-2026 | | 21.08.2026 |
| 14. | IFS (మెయిన్స్)-2024 | | 22.11.2026 |
| 15. | SO స్టెనో LDCE | 16.09.2026 | 12.12.2026 |
| 16. | CBI (DSP) LDCE | 24.12.2025 | 28.2.2026 |
| 17. | CISF AC(EXE) LDCE-2026 | 03.12.2025 | 8.3.2026 |

# డియస్సీ టెట్ ప్రత్యేకం

# జాగ్రఫీ



## హరిత విప్లవం

❍హరిత విప్లవ పితామహుడు – నార్మన్ బోర్లాగ్

❍ హరిత విప్లవం అనే పదాన్ని మొదటగా వాడిన వ్యక్తి – విలియం గాండే

❍భారతదేశ హరిత విప్లవ పితామహుడు – ఎమ్.ఎస్. స్వామినాథన్

❍హరితవిప్లవం 1960 దశాబ్దంలో ప్రవేశపెట్టడం జరిగింది. (1966 సం.లో) మొదటి దశ.

❍ **భారతదేశంలో హరిత విప్లవం ప్రవేశపెట్టిన ప్రాంతాలు**

తంజావూరు – తమిళనాడు
పశ్చిమ గోదావరి – ఆంధ్రప్రదేశ్
లుథియానా – పంజాబ్
రాయ్‌పూర్ – ఛత్తీస్‌ఘడ్
పాళీ – రాజస్థాన్
షాహాబాద్ – బీహార్
అలీఘర్ – ఉత్తరప్రదేశ్

❍**హరితవిప్లవంలో ముఖ్య అంశాలు :**

1. హెచ్‌వైవి విత్తనాలను వినియోగించాలి.
2. రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు అధిక పరిమాణంలో వినియోగించాలి.
3. నీటిపారుదల సౌకర్యాల కల్పన.

**హరిత విప్లవం 2.0**

❍వ్యవసాయ ఆవిష్కరణల యొక్క ఈ ఆధునిక దశ స్థిరమైన పద్ధతులు, ఖచ్చితమైన వ్యవసాయం, వాతావరణ- స్థిరమైన పంటలు, మరియు సమగ్ర వ్యవసాయ వ్యవస్థలపై దృష్టి పెడుతుంది.

❍రసాయన ఎరువులను తగ్గించడం, సాంకేతికతను ఉపయోగించడం మరియు జీవ వైవిధ్యాన్ని ప్రోత్సహించడం హరిత విప్లవం 2.0 ముఖ్య ఉద్దేశ్యం.

❍హరితవిప్లవం 2.0లో భాగంగా 2025 సం.లో ఐకార్ సంస్థ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసర్చ్) వారు రూపొందించిన వరి రకాలు :

**1. డిఆర్ఆర్ వరి 100 (కమల) :** ఐకార్ – ఐఐఆర్ఆర్ ద్వారా అభివృద్ధి చేయబడిన భారతదేశపు మొట్టమొదటి జీనోమ్ – ఎడిట్ చేయబడిన అధిక దిగుబడి ఇచ్చే వరి రకం (హైదరాబాద్ వారి)

**2. పూ.సా.** డిఎస్‌టి వరి 1 అనేది మరొక అద్భుతమైన జన్యు సవరణ వరి రకం. దీనిని న్యూఢిల్లీ లోని ఐకార్ – ఐఏఆర్ఐ అభివృద్ధి చేసింది.

మన్మోహన్ సింగ్ 2006-07 సంవత్సరాన్ని



వ్యవసాయ పునరుద్ధరణ సంవత్సరంగా పేర్కొన్నారు. దీనిని రెండవ దశ హరితవిప్లవంగా పేర్కొంటారు.

**1. హరితవిప్లవంలోని ప్రభావితం అయ్యే అంశాలు ఏవి?**
ఎ. హెచ్‌వైవి విత్తనాల పంపిణీ
బి. రసాయనిక ఎరువుల పంపిణీ
సి. నీటిపారుదల సౌకర్యాల కల్పన
1. ఎ మాత్రమే  2. బి మరియు సి
3. ఎ మరియు సి  4. ఎ,బి మరియు సి

**2. హరిత విప్లవం ఏ సంవత్సరంలో ప్రారంభించారు?**
1. 1966  2. 1964
3. 1967  4. 1960

**3. హరితవిప్లవ పితామహుడు అని ఎవరిని పిలుస్తారు?**
1. ఎమ్.ఎస్. స్వామినాథన్
2. వర్గీస్ కురియన్  3. నార్మన్ బోర్లాగ్
4. హిరలాల్ చౌదరి

**4. భారతదేశంలో హరితవిప్లవాన్ని అభివృద్ధి చేసింది ఎవరు?**
1. నార్మన్ బోర్లాగ్
2. ఎమ్.ఎస్. స్వామినాథన్  3. వర్గీస్ కురియన్
4. హిరలాల్ చౌదరి

**5. రెండవదశ హరితవిప్లవాన్ని ఎవరు ప్రవేశపెట్టారు?**
1. జవహర్‌లాల్ నెహ్రూ
2. ఇందిరాగాంధీ  3. రాజీవ్‌గాంధీ
4. మన్మోహన్ సింగ్

**6. హరిత విప్లవం 2.0 లోని ప్రధాన అంశాలను గుర్తించండి?**
ఎ. రసాయన ఎరువులను తగ్గించడం
బి. సాంకేతికతను ఉపయోగించడం
సి. జీవ వైవిధ్యాన్ని ప్రోత్సహించడం
1. ఎ మరియు బి  2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి  4. ఎ మరియు సి

**7. ఐకార్ – ఐఏఆర్ఐ సంస్థ ఎక్కడ ఉంది?**
1. న్యూఢిల్లీ  2. పూణె
3. అహ్మదాబాద్  4. కోల్‌కత్త

**8. ఐకార్ – ఐఐఆర్ఆర్ సంస్థ ఎక్కడ ఉంది?**
1. న్యూఢిల్లీ  2. హైదరాబాద్
3. చెన్నై  4. తిరువనంతపురం

**9. ఐకార్ – ఐఏఆర్ఐ సంస్థ వారు రూపొందించిన వరి వంగడం ఏది?**
1. లూనీశ్రీ  2. కమల
3. ఐఆర్-20  4. పూసా

**10. ఐకార్ – ఐఐఆర్ఆర్ సంస్థ వారు రూపొందించిన వరి వంగడం ఏది?**
1. లూనాశ్రీ  2. పూసా
3. కమల  4. ఐఆర్-8

**జవాబులు :**
1)4, 2)1, 3)3, 4)2, 5)4, 6)3, 7)1, 8)2, 9)4, 10)3



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ

# క్విజ్ కరెంట్ అఫైర్స్

1. ప్రపంచ సంతోష సూచిక 2025 ప్రకారం, వరుసగా ఎనిమిదోసారి ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశంగా నిలిచిన దేశం ఏది?
ఎ) డెన్మార్క్ (Denmark)
బి) ఐస్‌లాండ్ (Iceland)
సి) ఫిన్లాండ్ (Finland)
డి) స్వీడన్ (Sweden)

2. తెలంగాణలో విద్యార్థులలో డ్రగ్స్ వాడకాన్ని అరికట్టడానికి రూపొందించిన AI ఆధారిత వాట్సాప్ చాట్‌బాట్ పేరు ఏమిటి?
ఎ) స్నేహిత్-TG (Snehith-TG)
బి) మిత్ర-TG (Mitra-TG)
సి) సహాయక్-TG (Sahayak-TG)
డి) రక్షక్-TG (Rakshak-TG)

3. అబిద్ అలీ తన కోచింగ్ కెరీర్‌లో ఏ దేశపు జాతీయ క్రికెట్ జట్టుకు 2002 నుండి 2005 వరకు శిక్షణ ఇచ్చారు?
ఎ) మాల్దీవులు
బి) యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్
సి) ఆంధ్రప్రదేశ్
డి) కాలిఫోర్నియా

4. తెలంగాణ శాసనసభలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ మొత్తం ఎంత?
ఎ) 2.54 లక్షల కోట్లు
బి) 3.04 లక్షల కోట్లు
సి) 3.54 లక్షల కోట్లు
డి) 4.04 లక్షల కోట్లు

5. తెలంగాణ బడ్జెట్‌ను శాసనసభలో ఎవరు ప్రవేశపెట్టారు?
ఎ) రేవంత్ రెడ్డి
బి) భట్టి విక్రమార్క
సి) మల్లు భట్టి విక్రమార్క
డి) ఉత్తమ్ కుమార్ రెడ్డి

6. తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీ కింద ఎన్ని



లక్షల రూపాయలు మాఫీ చేసింది?
ఎ) 1.04 లక్షలు  బి) 1.04 కోట్లు
సి) 1.043 లక్షలు  డి) 1.043 కోట్లు

7. “ఏ దేశం యొక్క నిజమైన పురోగతి అట్టడుగు వర్గాలను పైకి తీసుకురావడానికి దాని అంకితభావం ద్వారా నిర్వచించబడుతుంది” అని ఎవరు అన్నారు? (Any nations true progress is defined by its dedication to uplifting marginal)
ఎ) నరేంద్ర మోదీ  బి) ద్రౌపది ముర్ము
సి) నితీష్ కుమార్
డి) రామ్ నాథ్ కోవింద్

8. “గత ఆరు దశాబ్దాలలో, భారతదేశంలో ధాన్యపు ఉత్పత్తి ఎంత శాతం పెరిగింది?”
ఎ) 7.9%  బి) 222.0%
సి) 276.5%  డి) 306.3%

9. భారతదేశం మరియు మారిషస్ సంబంధాల గురించి వ్యాఖ్యానిస్తూ, “భారతదేశం తుమ్మితే, మేము జలుబుతో బాధపడతాము” అని ఇటీవల పేర్కొన్న నాయకుడు ఎవరు?
ఎ) సుబ్రహ్మణ్యం జైశంకర్
బి) అనిల్ కుమార్ బచ్చూ
సి) నరేంద్ర మోదీ
డి) అమిత్ షా

10. సునీతా విలియమ్స్ ఏ అంతరిక్ష నౌక ద్వారా భూమికి తిరిగి వచ్చారు?
ఎ) సోయుజ్  బి) స్పేస్ షటిల్
సి) క్రూ డ్రాగన్  డి) అపోలో

11. తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీ కింద ఎన్ని లక్షల రూపాయలు మాఫీ చేసింది?
ఎ) 1.04 లక్షలు  బి) 1.04 కోట్లు
సి) 1.043 లక్షలు  డి) 1.043 కోట్లు

12. “భారతదేశ క్షిపణి మనిషి” అని ఎవరిని పిలుస్తారు?
ఎ) విక్రమ్ సారాభాయ్
బి) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
సి) హోమీ జె. భాభా
డి) సి.వి. రామన్



**జవాబులు:**
1. సి) ఫిన్లాండ్ (Finland)
2. బి) మిత్ర-TG (Mitra-TG)
3. బి) యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్
4. బి) 3.04 లక్షల కోట్లు
5. సి) మల్లు భట్టి విక్రమార్క
6. డి) 1.043 కోట్లు
7. బి) ద్రౌపది ముర్ము
8. డి) 306.3%
9. బి) అనిల్ కుమార్ బచ్చూ
10. సి) క్రూ డ్రాగన్
11. డి) 1.043 కోట్లు
12. బి) ఎ.పి.జె. అబ్దుల్ కలాం



మండా వెంకట అప్పారావు
హైదరాబాద్.

# AP/TG TET, DSC స్పెషల్

# బయాలజి




**1. సరైన వాటితో జతపరుచుము**

1. ఉప్పునీరు — ఎ. 97%
2. మంచినీరు — బి. 1.75 - 2%
3. భూగర్భ మంచినీరు — సి. 0.01%
4. ఉపరితల మంచినీరు — డి. 2.5-2.75%
5. గ్లేసియర్, మంచు, హిమపాతం — ఇ. 0.7%-0.8%

1. ఎ,సి,ఇ,డి,బి 2. ఎ,సి,డి,ఇ,బి
3. ఎ,డి,సి,ఇ,బి 4. ఎ,డి,ఇ,సి,బి

**2. గట్టుబలంగా ఉండేందుకు, నేలలో నైట్రోజన్ నిల్వలు పెంచేందుకు గట్టు మీద రైతులు పెంచే మొక్కలు**

1. గ్లేకోడియా 2. గ్లైసీరిడియా
3. గ్లైరిసిడియా 4. గ్లైకోపోడియా

**3. మైక్రో ఇరిగేషన్ పద్ధతికి ఉదాహరణ ?**

1. డ్రిఫ్ పద్ధతి
2. స్ప్రింక్లర్ పద్ధతి
3. డ్రిప్ మరియు స్ప్రింక్లర్ పద్ధతి
4. డ్రిప్, స్ప్రింక్లర్ , ఇంకుడు గుంతలు తవ్వడం.

**4. ఏ సంస్థ యొక్క అంచనా మరియు ఏ సంవత్సరం నాటికి వివిధ దేశాల్లో నివసిస్తున్న 1.8 బిలియన్ల ప్రజలు నీటి కొరతతో సతమతం అవుతున్నారు?**

1. యుఎన్‌డిపి-2025
2. యుఎన్‌డిపి-2030 3. ఎఫ్ఏఓ-2025
4. ఎఫ్ఏఓ-2030

**5. సెంటర్ ఆఫ్ వరల్డ్ సాలిడిటరి సంస్థ ఉన్న చోటు మరియు దాని విధి?**

1. సికింద్రాబాద్ - మృత్తికా క్రమశిక్షణ నిర్మూలన
2. సికింద్రాబాద్ - భూగర్భజల సుస్థిరత్వం
3. సికింద్రాబాద్ - మృత్తికా క్రమక్షయ నిర్మూలన, భూగర్భజలాల సుస్థిరత్వం
4. సికింద్రాబాద్ - భూగర్భజలాల సుస్థిరత్వము, పర్యావరణ పరిరక్షణ

**6. అడవులు లేని ఖండం**

1. ఆస్ట్రేలియా 2. ఐరోపా
3. ఆర్కిటిక్ 4. అంటార్కిటికా

**7. ప్రతి సంవత్సరం భూమిపై ఎన్ని ఎకరాల అడవులు నరికివేయబడుతున్నాయి?**

1. 33 మిలియన్ల ఎకరాలు
2. 34 మిలియన్ల ఎకరాలు
3. 35 మిలియన్ల ఎకరాలు
4. 36 మిలియన్ల ఎకరాలు

**8. ప్రపంచంలో విడుదల అయ్యే హరిత గృహ వాయువుల మొత్తంలో ఎంత శాతం వాయువులు అడవులు నరికివేయడం వలన విడుదల అవుతున్నాయి?**

1. 10% 2. 12%
3. 13% 4. 15%

**9. అడవులలోని వృక్షాలను కొట్టివేయకుండా ఉద్యమాన్ని నిర్వహించిన వారు?**

1. గుజరాత్ - బిష్ణోయిలు
2. రాజస్థాన్ - బిష్ణోయిలు
3. గుజరాత్ - వైష్ణోయిలు
4. రాజస్థాన్ - వైష్ణోయిలు

**10. మన రాష్ట్రంలో అడవులను కాపాడుతున్న గిరిజన తెగలు?**

1. చెంచులు, ఖాసీలు
2. గోండులు, భిల్లులు 3. గోండులు, చెంచులు
4. చెంచులు, భిల్లులు

**11. ఉత్తర భారతదేశంలోని ఓ గ్రామ ప్రజలు ప్రకృతిని కాపాడుకోనేందుకు ఎన్ని నియమాలతో స్వయంచట్టం చేసుకున్నారు?**

## సహజ వనరులు




1. 26 2. 27
3. 28 4. 29

**12. ఐయుసిఎన్ విధి?**

ఎ. పర్యావరణ పరిరక్షణ బి. ఆవాసాల పరిరక్షణ
సి. వన్యప్రాణుల పరిరక్షణ డి. నేల పరిరక్షణ

1. బి,సి,డి 2. ఎ,బి,సి
3. బి,సి 4. ఎ,సి

**13. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ఎల్ఇడి బల్బులను ఇవ్వడం దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు.**

1. తగ్గించడం 2. తిరిగి వాడడం
3. పునఃచక్రీయం 4. తిరిగి ఏర్పరచడం

**14. ఎఫ్ఏఓ (FAO)విస్తరణ రూపం?**

1. ఫారన్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్
2. ఫైనాన్స్ & అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్
3. ఫుడ్ & అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్
4. ఫుడ్ & అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్ ఆర్గనైజేషన్

**15. అనవసర నీటి వినియోగం పై నిషేదం విధించిన దేశం?**

1. చైనా 2. బ్రిటన్
3. మెక్సికో 4. ఆస్ట్రేలియా

**16. ప్రభుత్వ మరియు ప్రైవేటు సహకారంతో ఏర్పడిన సంస్థ?**

1. ఎఫ్ఎఓ 2. యుఎన్‌డిపి
3. ఇక్రిశాట్ 4. ఐయుసిఎన్

**17. ఐయుసిఎన్ అనగా?**

1. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ ద కన్సర్వేషన్ ఆఫ్ నేషన్
2. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ ద కన్వర్షన్ ఆఫ్ నేచర్
3. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ ద కన్సర్వేషన్ ఆఫ్ నేచర్
4. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ ద కన్వర్షన్ ఆఫ్ నేషన్

**18. బయోడీజిల్ ఉత్పత్తికి ఉపయోగించే మొక్క?**

1. జట్రోప కర్నాస్ 2. జట్రోప కాట్రస్
3. జట్రోప కర్లాస్ 4. జట్రోప కర్కాస్

**19. ఎమ్‌టిపి (MTP) యొక్క విస్తరణ రూపం?**

1. మౌంటెన్ టాప్ రికవర్
2. మౌంటెన్ టాప్ రెడ్యూస్
3. మౌంటెన్ టాప్ రీయూజ్
4. మౌంటెన్ టాప్ రిమూవల్

**20. మానవ, జంతు, వృక్షరూపాలన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి సంబంధాన్ని కలిగి ఉన్నాయి. దీనిలో ఏ ఒక్కదానికి ఆటంకం కలిగినప్పటికీ అది మరొక దానిపై ప్రభావం చూపుతుంది అని శ్రీమతి ఇందిరాగాంధీగారు తెలిపినది ఎపుడు?**

1. మార్చి, 6, 1980
2. ఏప్రిల్ 6, 1980 3. మార్చి, 8, 1980
4. ఏప్రిల్ 8, 1980

**21. కంటూర్ పట్టీ పంటల ఉపయోగం?**

1. నీటి సంరక్షణ 2. నేల సంరక్షణ
3. నీటి, నేల సంరక్షణ
4. నేల, పర్యావరణ పరిరక్షణ

**22. కార్ల తయారీదార్లు, ఆటోమొబైల్ తయారీలో వాడే చాలా పదార్థాలను పునఃచక్రీయం చేసిన దేశం?**

1. చైనా 2. మెక్సికో
3. జపాన్ 4. అమెరికా

**23. జీవ ఇంధనాలను తయారు చేసే పద్ధతిని ఏమందురు?**

1. బయో ఈస్టరీఫికేషన్ 2. బయో సల్ఫోనికేషన్
3. బయో కాస్టరీఫికేషన్ 4. బయో ఎస్టరిఫికేషన్

**24. ప్రపంచం మొత్తంలో ఎన్ని వృక్షజాతులను ఔషధాల తయారీలో వినియోగిస్తున్నారు?**

1. 500 నుండి 700
2. 5000 నుండి 7000
3. 50,000 నుండి 70,000
4. 5,00,000 నుండి 7,00,000

**25. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అందుబాటులో ఉన్న మొత్తం నీటిలో వివిధ రంగాలు వినియోగించుకుంటున్న నీటి ఆధారంగా క్రింది వాటిలో సరైన వాటిని జతపరుచుము.**

1. గృహ అవసరాలకు — ఎ. 10
2. నీటి పారుదలకు — బి. 21
3. శక్తి ఉత్పాదనకు — సి. 2268
4. పరిశ్రమలు — డి. 1

1. సి,బి,డి,ఎ 2. బి,సి,డి,ఎ
3. సి,బి,ఎ,డి 4. బి,సి,ఎ,డి

**జవాబులు :**

1)4, 2)3, 3)3, 4)3, 5)2, 6)4, 7)4, 8)4, 9)2, 10)3, 11)4, 12)2, 13)1, 14)3, 15)4, 16)4, 17)3, 18)4, 19)4, 20)1, 21)2, 22)3, 23)4, 24)3, 25)2.



D. Sai Sree Reddy
Content Writer
Cell 830944067

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

## ఏపీ డీఎస్సీకి 5.67 లక్షల దరఖాస్తులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకాల కోసం జారీ చేసిన డీఎస్సీ 2025 నోటిఫికేషన్ ఆన్‌లైన్ దరఖాస్తు గడువు మే 15 అర్ధరాత్రితో ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.67 దరఖాస్తులు సమర్పించినట్టు పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. మెగా డీఎస్సీ 2025 నోటిఫికేషన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టగా ఏప్రిల్ 20 నుంచి దరఖాస్తులు సమర్పణకు అవకాశం కల్పించారు. ఈ నోటిఫికేషన్‌లో ఊహించని రీతిలో పలు కఠిన నిబంధనలు ఉండటంతో అనుకున్న స్థాయిలో దరఖాస్తులు రాలేదని గుర్తించిన విద్యాశాఖ ఆ తర్వాత డిగ్రీ అర్హత మార్కులను 40 శాతానికి తగ్గించి, టెట్‌లో ఇచ్చిన నిబంధనల మేరకే డీఎస్సీకి కూడా అర్హత మార్కులు తగ్గించింది. మరోవైపు పదో తరగతి వరకు సీబీఎస్ఈలో చదివి, డీఈడీ, టెట్ పూర్తి చేసినవారికీ డీఎస్సీ దరఖాస్తులో ఇబ్బందులెదురైనాయి. సాధారణంగా సీబీఎస్ఈ విద్యార్థులకు పదో తరగతిలో ఫస్ట్ లాంగ్వేజ్ కింద ఇంగ్లిష్, సెకండ్ లాంగ్వేజ్ కింద తెలుగు/హిందీ/ఉర్దూ వంటి ఇతర భాషలు ఉంటాయి. ఆ ప్రకారంగా చదివిన వారిలో మొదటి భాషగా తెలుగు ఉంటేనే ఎస్‌జీటీ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని డీఎస్సీలో నిబంధన పెట్టడంతో సీబీఎస్ఈ అభ్యర్థులు డీఎస్సీకి దూరమయ్యారు.

దరఖాస్తు గడువు పొడిగించాలని నిరుద్యోగులు కోరుతున్నారు. దరఖాస్తు గడువు పొడిగిస్తే దాదాపు 7 లక్షల వరకు దరఖాస్తులు వచ్చే అవకాశం ఉంది.

# వీక్లీ రౌండప్

# అంతర్జాతీయం

**మే 12 - మే 18**

- కశ్మీర్ సమస్య పరిష్కారానికి భారత్, పాకిస్థాన్ దేశాలతో కలిసి పనిచేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు.
- సింధూ జలాల నిలిపివేతపై తీసుకున్న నిర్ణయాన్ని పునః పరిశీలన చేయాలంటూ పాకిస్థాన్ జల వనరుల మంత్రిత్వ శాఖ భారత్‌కు విజ్ఞప్తి చేసింది.
- పాకిస్థాన్‌లో ఎటువంటి అణుధార్మికత లీకేజీ లేదని అణ్వాయుధ నిల్వల నుంచి ఎటువంటి రేడిషన్ రావడం లేదని, ఐఏఈఏ చెప్పింది.
- గాజా నగరం పై ఇజ్రాయెల్ మరోసారి భీకర దాడులు జరిపింది. ఈ వైమానిక దాడులలో 54 మంది మృతి చెందారు.
- సౌదీ అరేబియాలో ప్రపంచంలోనే మొట్టమొదటి కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత డాక్టర్ క్లినిక్ ప్రారంభమైంది. చైనాలోని మెడికల్ టెక్నాలజీ సంస్థ సైనీ ఏఐ, సౌదీ ఆరోగ్య సంస్థ అల్మూసా హెల్త్ గ్రూప్ కలిసి ఈ ప్రయోగాత్మక కార్యక్రమాన్ని ప్రారంభిం చాయి. డాక్టర్ హువా అనే ఏఐ ఆధారిత డాక్టర్ ఇక్కడ సేవలు అందిస్తుంది.
- వాణిజ్యాన్ని ఎరగా చూపి భారత్- పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వ్యాఖ్యానించారు
- అఫ్గానిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం తాజాగా చదరంగంపై దేశవ్యాప్తంగా నిషేధం విధించింది
- తమ కీలక ఎయిర్‌బేస్‌లపై భారత్ వైమానికి దాడులు జరిపిందని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అన్నారు.
- తమ కంపెనీకి చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పాటు అజూర్ టెక్నాలజీని ఇజ్రాయిల్ సైన్యానికి అమ్మినట్లు మైక్రోసాఫ్ట్ సంస్థ అంగీకరించింది.
- చైనా గూఢచారి నౌక డా యాంగ్ యి హావో భారత జలాల్లో సంచరిస్తోంది. గూఢచర్యం కోసం దీనిని పంపినట్లు భావిస్తున్నారు.
- అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ సారథ్యంలోని 'ప్రాజెక్ట్ కైపర్' భారత్‌లో శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నది
- అమెరికా ప్రైవేట్ స్పేస్ సంస్థ 'యాక్సియమ్' చేపడుతున్న మానవ సహిత అంతరిక్ష ప్రయోగం 'ఏఎక్స్-4' మిషన్ వాయిదా పడింది.

# OPERATION SINDOOR

- భారత్ కు వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని పెంచి పోషించడమేగాక మన దేశంపై విషం చిమ్ముతున్న పాకిస్థాన్ ను అంతర్జాతీయంగా ఏకాకిని చేసేందుకు కేంద్రం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. వీటికి శశిథరూర్ (కాంగ్రెస్), రవిశంకర్ ప్రసాద్ (బీజేపీ), బైజయంత్ పాండా (బీజేపీ), సంజయ్‌కుమార్ ఝా (జేడీ-యూ), కనిమొళి (డీఎంకే), సుప్రియా సూలె (ఎన్సీపీ-ఎస్పీ), శ్రీకాంత్ శిండే (శివసేన)లు నేతృత్వం వహిస్తున్నారు.

శశిథరూర్ టీమ్ : అమెరికా, పనామా, గయానా, బ్రెజిల్, కొలంబియా

కనిమొళి టీమ్: రష్యా, స్పెయిన్, గ్రీస్, స్లోవేనియా, లాట్వియా

రవిశంకర్ ప్రసాద్ టీమ్ : యూకే, ఫ్రాన్స్, జర్మనీ, ఈయూ, ఇటలీ, డెన్మార్క్

సుప్రియా సూలే టీమ్ : ఈజిప్ట్, ఖతార్, ఇథియోపియా, దక్షిణాఫ్రికా

బైజయంత్ పాండా టీమ్ : సౌదీఅరేబియా, కువైట్, బహ్రెయిన్, అల్జీరియా

సంజయ్‌కుమార్ ఝా టీమ్ : ఇండోనేసియా, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, జపాన్, సింగపూర్

శ్రీకాంత్ శిండే టీమ్: యూఏఈ, లైబీరియా, డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సియెర్రా లియోన్








# జాతీయం

**మే 12 - మే 18**

- సీమాంతర ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ అంతం చేసే వరకు సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తామని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ స్పష్టం చేశారు.
- లష్కరే తయ్యిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'ను అంతర్జాతీయ ఉగ్రసంస్థల జాబితాలో చేర్చేందుకు భారత్ ఐరాసలో తన స్వరాన్ని గట్టిగా వినిపించింది.
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ మర్యాద పూర్వకంగా ఖతార్ వేదికగా కలిశారు.
- తుర్కియేలోని ఇనోను విశ్వవిద్యాలయంతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాన్ని (ఎంఓయూ) నిలిపివేసినట్లు జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (జేఎన్‌యూ) ప్రకటించింది.
- భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ బాధ్యతలు చేపట్టారు.
- ఉత్తరప్రదేశ్‌లోని జేవర్ వద్ద రూ.3,706 కోట్ల వ్యయంతో సెమీకండక్టర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు.
- భారత్ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన డ్రోన్ల విధ్వంసక వ్యవస్థ 'భార్గవాస్త్ర'ను విజయవంతంగా పరీక్షించారు.




- ఉత్తరప్రదేశ్‌లో బర్డ్ ఫ్లూ వ్యాపించింది. గోరఖ్‌పూర్‌లోని జంతు ప్రదర్శనశాలలో ఓ పులి బర్డ్ ఫ్లూతో మరణించింది.
- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మెన్‌గా రక్షణ శాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్‌ను నియమించారు.
- వాణిజ్యం ఆపేస్తానని ఒత్తిడి తెచ్చి భారత్, పాక్‌ను కాల్పుల విరమణకు ఒప్పంచానని ట్రంప్ చేసిన ప్రకటనను భారత విదేశాంగ శాఖ ఖండించింది.
- రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది.
- భారత్ ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ అదనపు యూనిట్స్‌ని రష్యా నుంచి దిగుమతి చేసుకోవాలని నిర్ణయించింది
- పంజాబ్‌లోని అదంపూర్ ఎయిర్‌బేస్‌కు ప్రధాని మోదీ వెళ్లి ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న సైనికులతో ముచ్చటించారు.
- బ్రిక్స్ విద్యుత్ మంత్రుల సమావేశానికి భారత్ తరఫున కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల, విద్యుత్ శాఖల మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ హాజరయ్యారు.
- ఉగ్రవాదులకు ఆయుధాలు, శిక్షణ, ఫైనాన్స్ ఇవ్వడం ద్వారా పాకిస్థాన్ మానవాళికి ప్రమాదంగా మారినట్లు ఎంఐఎం చీఫ్ ఓవైసీ తెలిపారు.
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జగద్గురు స్వామి రామభద్రాచార్య జ్ఞానపీఠ పురస్కారాన్ని అందుకున్నారు. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు అవార్డును అందజేశారు. చిత్రకూట్‌లో ఉన్న తులసీ పీఠాన్ని ఆయన స్థాపించారు.
- భారతీయ పర్వతారోహకుడు సుబ్రతా ఘోష్ మౌంట్ ఎవరెస్ట్ శిఖరంపై ప్రాణాలు విడిచారు.
- తుర్కియే సంస్థ సెలెబి ఏవియేషన్ సెక్యూరిటీ క్లియరెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది.
- పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భారత్‌తో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు.
- కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ మంత్రివర్గంలో భారత సంతతికి చెందిన నలుగురికి స్థానం కల్పించారు. విదేశాంగ మంత్రిగా అనితా ఆనంద్‌ను నియమించారు.

# విద్య, ఉద్యోగ సమాచారం




**2,964 సర్కిల్ బేస్డ్ ఆఫీసర్ పోస్టుల భర్తీ**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) 2964 ఖాళీలతో సర్కిల్ బేస్డ్ ఆఫీసర్ జాబ్ నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం పోస్టుల్లో తెలుగు రాష్ట్రాలకు సంబంధించి హైదరాబాద్ సర్కిల్‌లో 233 పోస్టులు, అమరావతి సర్కిల్‌లో 186 పోస్టులు ఉన్నాయి.

ఈపోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు ఏదైనా విభాగంలో గ్రాడ్యుయేషన్/ తత్సమాన ఉత్తీర్ణత కలిగి ఉండాలి. ఈ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు నెలకు 48,480 బేసిక్ పే ఉంటుంది. ఇతర సౌకర్యాలు, అలవెన్స్‌లు కూడా ఉంటాయి. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు మే 09వ తేదీ నుంచి మే 29వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులు పూర్తివివరాలను అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు.

విద్యార్హత: అభ్యర్థులు ఏదైనా విభాగంలో గ్రాడ్యుయేషన్/ తత్సమాన ఉత్తీర్ణత ఉండాలి.

వయోపరిమితి: 03.04.2025 నాటికి 21 ఏళ్ల నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి. 01.05.1995 - 30.04.2004 మధ్య జన్మించి ఉండాలి. ఎస్సీ/ ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, పీడీబ్ల్యూడీ (జనరల్/ ఈడబ్ల్యూఎస్) అభ్యర్థులకు పదేళ్లు గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

వేతనం: నెలకు రూ.48,480 బేసిక్ పే ఉంటుంది.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

దరఖాస్తు ఫీజు: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులకు ఫీజు లేదు. ఇతరులు రూ.750 చెల్లించాల్సి ఉంటుంది.

ఎంపిక విధానం: ఆన్‌లైన్ రాత పరీక్ష, స్క్రీనింగ్ టెస్ట్, ఇంటర్వ్యూ, స్థానిక భాష పరీక్ష ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:




హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్, అనంతపురం, గుంటూరు/ విజయవాడ, కర్నూలు, రాజమండ్రి, శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం.

ముఖ్యమైన తేదీలు :

దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: మే 9, 2025

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది: మే 29, 2025

ఆన్‌లైన్ పరీక్ష: 2025 జులై నెలలో ఉంటుంది.

**ఏపీపీఎస్సీ ఉద్యోగ నియామక పరీక్షలు వాయిదా!**

మెగా డీఎస్సీకి సంబంధించిన రాత పరీక్షలు జూన్ 6 నుంచి జరగనున్న క్రమంలో ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పలు పరీక్షలు వాయిదా పడ్డాయి. జూన్ 6 నుంచి 26 మధ్య వేర్వేరు తేదీల్లో రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు శాఖాపరమైన పరీక్షలు, ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీ లెక్చరర్ల నియామక పరీక్షలు జరగాల్సి ఉన్నాయి. అయితే ఈ పరీక్షలు రాసే వారిలో కూడా కొందరు డీఎస్సీకి సన్నద్ధమవుతున్నారు. పరీక్షల నిర్వహణకు పరీక్షా కేంద్రాల ఎంపిక పరంగానూ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వీటన్నింటి దృష్ట్యా ఏపీపీఎస్సీ ఆయా పరీక్షలను వాయిదా వేసింది. తదుపరి తేదీలు త్వరలో ప్రకటిస్తారు.

**APRS CET ఫలితాలు**

ఆంధ్రప్రదేశ్ గురుకుల స్కూళ్లలో 5వ తరగతి ప్రవేశాలకు సంబంధించిన APRS CET ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ https://aprs.apcfss.in/ ద్వారా తమ ఫలితాలు చెక్ చేసుకోవచ్చు.

**డీఎస్సీ ఆన్‌లైన్ రాత పరీక్షలు జూన్ 6 నుంచి జులై 6 వరకు**

ఈ మెగా డీఎస్సీలో మొత్తం 16,347 పోస్టులు భర్తీ చేయనున్నారు. డీఎస్సీ పరీక్షలకు మే 30నుంచి హాల్‌టికెట్లను జారీ చేయనుంది. కంప్యూటర్ ఆధారిత ఆన్‌లైన్ రాత పరీక్షలు జూన్ 6 నుంచి జులై 6 వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ త్వరలోనే విడుదలకానుంది.

**నీట్ పరీక్షా ఫలితాలకు బ్రేక్**

నీట్ ఫలితాలను విడుదల చేయవద్దని మద్రాస్ హైకోర్టు అధికారులను ఆదేశించింది నీట్ పరీక్షా ఫలితాలపై మద్రాస్ హైకోర్టు స్టే విధించింది. మే 4న చెన్నైలోని అవడిలోని ఒక పరీక్ష కేంద్రంలో విద్యుత్ అంతరాయం కారణంగా 45 నిమిషాల పాటు పరీక్ష ఆగిపోయింది. దాంతో పరీక్ష పూర్తి చేయలేకపోయిన విద్యార్థులు పరీక్ష తిరిగి నిర్వహించాలని కోరుతూ కోర్టును ఆశ్రయించారు.

విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై మే 17న కోర్టు విచారణ జరిపింది. ఈ మేరకు జాతీయ పరీక్షా సంస్థ స్పందించే వరకూ ఫలితాలను నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను జూన్ 2వ తేదీకి వాయిదా వేసింది. ఇప్పటికే నీట్ ఫలితాలపై మధ్యప్రదేశ్ హైకోర్టు స్టే విధించింది.

**రీ కౌంటింగ్, రీవెరిఫికేషన్ ఫలితాలు**

ఆంధ్రప్రదేశ్ పదో తరగతి రీ కౌంటింగ్, రీవెరిఫికేషన్ ఫలితాలు విడుదలయ్యాయి. డైరెక్టరేట్ ఆఫ్ ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారిక వెబ్‌సైట్లో ఫలితాలను అందుబాటులో ఉంచింది.

**సప్లిమెంటరీ హాల్‌టికెట్లు విడుదల**

ఏపీ ఎస్ఎస్‌సీ సప్లిమెంటరీ పరీక్షలు మే 19 నుంచి 28 వరకు జరుగనున్నాయి. సప్లిమెంటరీ హాల్‌టికెట్లు సైతం విడుదలయ్యాయి. విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా లేదా వాట్సాప్ ద్వారా ఈ హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.